# ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక
RNI No.APTEL/2011/38267



**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546



సంపుటి : 16 సంచిక : 007 గురువారం 09-07-2026
ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం..

### వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా హనుమ కొండ డీసీసీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడు తూ,ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ పాలన సాగిందన్నారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ఆశయాలకు అనుగుణంగా ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడిగా వైఎస్సార్ చరిత్రలో నిలిచి పోయారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం రైతు భరోసా నిధుల




విడుదల సందర్భంగా వరంగల్ పార్ల మెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు.

## న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలి..

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత






**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

పోలీస్ స్టేషన్ వచ్చే ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని భరోసాని కలిగిం చాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత,ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. బుధవారం వెస్ట్‌జోన్ పరిధిలోని స్టేషన్ ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం సందర్శించారు. ఈ ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ పూల మొక్కను అందజేశారు.

అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు, స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించడంత పాటు, స్టేషన్ సంబంధించిన పలు రికార్డు లను పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు, స్టేషన్ పరిధిలో తరుచు అధిక సంఖ్యలో జరిగే నేరాలు, స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ప్రస్తుత గ్రామాల్లో స్థితిగతులు, స్టేషన్ నిర్వహణ, పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ వేణు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా అధికారులు, సిబ్బంది ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేస్తున్నామని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు ఫిర్యాదు దారునికి రశీదు అందజేయా లని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులను పోలీస్ స్టేషన్ ఎక్కువ సేపు వేసి వుండే పరిస్థితి రాకుండా స్టేషన్ అధికారులు, సిబ్బంది చూడాలని. ముఖ్యంగా రాత్రి సమయాల్లో వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ తెలియ జేసారు. పోలీస్ కమిషనర్ వెంట్ వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్రనాయక్, ఏసిపి భీంశర్మ, ఇన్స్‌స్పెక్టర్ వేణు, ఎస్.ఐ మనిషా వున్నారు.

## నిరాడంబరంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు

### మానసిక దివ్యాంగ పిల్లలతో పుట్టినరోజు జరుపుకున్న... ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

మానసిక దివ్యాంగ పిల్లలతో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నా రు. హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసం లో తన జన్మదిన వేడుకలను మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన మానసిక దివ్యంగా చిన్నారులతో కలసి జరుపుకున్నారు. చిన్నారులతో కలసి కేక్ కట్ చేశారు. చిన్నారు లను ఆప్యాయంగా పలకరిం చిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిన్నారులకు స్వయంగా స్వీట్లు తినిపించి,వారితో సన్నిహి తంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు ఎమ్మెల్యే కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యం..

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు

**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో 12వ వార్డులో శానిటేషన్ క్లీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఒకటవ వార్డు సుగ్లాంపల్లిలో మున్సిపల్ ఎన్నికలలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేశారు, అనంతరం విజయరమణ రావు ను నిలువెత్తు దండతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కృషి చేయడం జరుగుతుందని , సుల్తానాబాద్ మున్సిపల్ ను సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అందులో భాగంగానే వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణంతో పాటు రాజీవ్ రహదారికి ఆనుకొని ఉన్న శ్రీరాంపూర్ రోడ్డును ఆధునికరించి సెంటర్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

రాబోయే నాలుగు నెలల కాలంలో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని వివరించారు. 1,2,13,14,15 వార్డులలో పనులు మొదటి విడతలో శ్రీకారం చుట్టామని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ప్రజలు విశ్వాసం ఉంచి 15 వార్డులలో 13 వార్డులు కాంగ్రెస్ అభ్యర్థులను ఘనవిజయంతో గెలిపించడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని వివరించారు. మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాల బలోపేతం, ఉ



పాధి అవకాశాల కల్పన, మహిళలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన దిశగా నిరంతరం కృషి చేస్తోందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, వార్డు కౌన్సిలర్లు, ఈర్ల స్వరూప శేఖర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ టి రమేష్, అమిరీశెట్టి రాజలింగం, తిరుపతి, రాకేష్ , సిద్ధ తిరుపతి, దుగ్యాల సంతోష్ రావు, మహిళా సంఘ సభ్యులు, వార్డుల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, పలువురు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జిల్లా వ్యాప్తంగా "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు..



**ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్**

గత 36 సంవత్సరాలుగా నరేందర్ రెడ్డి విద్యారంగానికి ఎనలేని కృషి చేస్తున్నారని మరియు వారి ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో విద్య కు ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొంటూ విఎన్‌ఆర్ ఫౌండేషన్ అభిమానులు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను పలు ప్రాంతాలలో బుధవారం కేకు కట్ చేసి ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధింపచేస్తూ, భారతదేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో స్థిరపరుస్తూ ఉత్తమమైన స్థానాలు సీట్ల కేటాయింపుతో అత్యుత్తమ స్థానాన్ని కైవసం చేసుకోవడం వారికే సొంతమని హర్షం వ్యక్తం చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యులు అంజన్ కుమార్ మాట్లాడుతూ రాజకీయాల్లో సైతం తన ముద్ర వేసుకుంటూ కార్యకర్తల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. సౌమ్యునైన నరేందర్ రెడ్డి ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కిమ్ ఫహాద్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ చౌక వద్ద కేక్ కటింగ్, ఎన్ ఎస్ యు ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో కమాన్ సమీపాన అన్నదానం, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్య క్షులు మునిగంటి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ దగ్గర అన్నదానం, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్ ఆధ్వర్యంలో చింతకుంటలో కేక్ కటింగ్, దేశ్రాజ్ పల్లి లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు. తెలంగాణ చౌక్ లో నిర్వహించిన కార్యక్రమానికి కరీంనగర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మరియు వివిధ ప్రదేశాల్లో నిర్వహించిన వేడుకలను స్థానిక నాయ కులు పాల్గొని వేడుకలను జయప్రదం చేశారు.

## తాడిచర్ల దంపతులకు ఉస్మానియా వర్సిటీ డాక్టరేట్ గౌరవం!

### న్యాయశాస్త్రంలో అరుదైన మైలురాయిని అందుకున్న సురేష్ - రుక్మిణిలకు ఘన అభినందనలు

**మల్హర్, ప్రత్యక్ష సాక్షి**

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన భార్యాభర్తలు పులిగంటి సురేష్, కుంజ రుక్మిణిలు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి బుధవారం రోజున ఒకేసారి న్యాయశాస్త్రంలో డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టాలు సాధించి, గ్రామానికి అరుదైన విద్యా గౌరవాన్ని తీసుకువచ్చారు. ఒకే కుటుంబానికి చెందిన దంపతులు ఒకేసారి న్యాయరంగంలో ఈ అత్యున్నత మైలురాయిని అందుకోవడం విశేషం. సురేష్ న్యాయశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ బి. విజయలక్ష్మి పర్యవేక్షణలో "తెలంగాణ రాష్ట్రంలో వైవాహిక వివాదాల పరిష్కార స్థితి - హైదరాబాద్ జిల్లాను ప్రత్యేక ప్రస్తావనగా తీసుకున్న అధ్యయనం" అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. అలాగే కుంజ రుక్మిణి సహాయ ఆచార్యులు డాక్టర్ రాధికా యాదవ్ పర్యవేక్షణలో "తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కుల పరిరక్షణ - భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ప్రత్యేక ప్రస్తావనగా తీసుకున్న అధ్యయనం" అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్‌కు అర్హత సాధించారు. గ్రామ చరిత్రలోనే ఒకేసారి దంపతులు డాక్టరేట్ పట్టాలు





సాధించడం ఒక అరుదైన ఘట్టమని స్థానికులు, మేధావులు పేర్కొంటున్నారు. సమాజానికి ఉపయోగపడే చట్టపరమైన అంశాలపై విశ్లేషణాత్మక పరిశోధనలు చేసిన సురేష్ - రుక్మిణి దంపతులను ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, గ్రామస్థులు, కుటుంబ సభ్యులు ఘనంగా అభినందించారు. వీరు భవిష్యత్తులో న్యాయరంగంలో మరిన్ని పరిశోధనలు చేస్తూ సమాజానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## నిరంజన్ కుటుంబాన్ని పరామర్శించిన విష్ణురెడ్డి



**ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి**


హనుమకొండ హనుమాన్ నగర్‌కు చెందిన 17 ఏళ్ల నిరంజన్ ఇటీవల అనారో గ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడం పట్ల వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు వారి అల్లుడు విష్ణు రెడ్డి నిరంజన్ నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం నిరంజన్ కుటుంబ సభ్యులను పరా మర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనో ధైర్యాన్ని ఆ భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదిం చాలని ఆకాంక్షించారు.



## బ్రేక్‌ఫాస్ట్‌ను బ్రేక్ చేస్తున్నారా?

3లో

## వస్కుల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా కడియం జన్మదిన వేడుకలు

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

కడియం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్త హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఎలుకుర్తి గ్రామ శాఖ ఆధ్వర్యంలో కడియం వీరాభిమాని వస్కుల రమేష్ ఆధ్వర్యంలో, స్టేషన్ఘ న్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.

ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కడియం శ్రీహరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అన్నదానం పండ్ల పంపిణీ స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రపు రాజేంద్రప్రసాద్, ధర్మసాగర్ మండల అధ్యక్షుడు పెసరు రమేష్,ఎలుకుర్తి గ్రామ సర్పంచ్ నరిశెట్టి సుధాకర్,మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ వస్కుల శంకర్, మాజీ సర్పంచ్ మదాసి అరుణ యాదగిరి,ఎలుకుర్తి ఉప సర్పంచ్ కొలిపాక రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మినుముల సురేష్,వార్డు సభ్యులు,కడియం శ్రీహరి అభిమానులు మహిళా సంఘాలు, గ్రామ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొ న్నారు.

## ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసిన కౌన్సిలర్ సిద్ద తిరుపతి..



**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పూసాల పదమూడవ వార్డులో కౌన్సిలర్ సిద్ధ తిరుపతి ఆధ్వర్యంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు ఓటరు నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పు, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల తొలగింపు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల మేరకు ప్రతి అర్హులైన పౌరుడు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, అందుకు అవసరమైన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత అధికారులకు అందజేయాలని కౌన్సిలర్ సిద్ధ తిరుపతిసూచించారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అని పేర్కొన్న ఆయన, ప్రతి కుటుంబం ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవల్ అధికారులు బీఎల్ఓలు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## 17వ వార్షికోత్సవ వేడుకలకు ముస్తాబైన సుల్తానాబాద్ సాయిబాబా దేవాలయం..

### నేడు వైభవంగా గురు పౌర్ణమి నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి



**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

సుల్తానాబాద్: పట్టణంలోని స్వప్న కాలనీలో వెలసిన శ్రీ గణపతి దత్తాత్రేయ సుప్రభాత శ్రీ శిర్డీ సాయిబాబా దేవాలయంలో 17వవార్షికోత్సవం,గురుపౌర్ణమి మహోత్సవాలను ఈ నెల 9న గురువారం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్,సభ్యులు తెలిపారు. ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహక కమిటీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఉదయం 5 గంటలకు కాకడ హారతితో కార్యక్రమాలు ప్రారంభమై గణపతి పూజ, పుణ్యాహవాచనం, సాయిబాబా విశేష అభిషేకం, పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామార్చన, ప్రత్యేక అర్చనలు, హోమాలు, మంగళహారతులు నిర్వహించనున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మహామంగళహారతి అనంతరం భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం, సాయంత్రం భజనలు, సత్సంగాలు, సాయిబాబా మహిమలను వివరిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాత్రి శేజ్ హారతితో ఉత్సవాలు ముగియనున్నాయి.

గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ప్రత్యేక పార్కింగ్, తాగునీరు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు సాయినాథుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆయన ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు, స్థానిక యువకులు విస్తృతంగాసహకరిస్తున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను కలిగిస్తాయని, ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా హాజరై సాయినాథుని కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఏడుమోటలపల్లె తండాలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### రూ.2.70 లక్షల వ్యయంతో బోర్‌బావి, మోటార్ ఏర్పాటు



**బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం**

జగిత్యాల జిల్లాపెగడపల్లి మండలంలోని ఏడుమోటలపల్లె తండాలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో సుమారు రూ. 2.70 లక్షల వ్యయంతో బోర్‌బావి తవ్వించి, మోటార్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కదారి తిరుపతి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామం అభివృద్ధి కోసం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

మంత్రిగారు గిరిజన తండాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పిస్తూ మండలంలోని 3 గిరిజన తండాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 66 కోట్ల నిధులను కేటాయించినట్లు తెలిపారు. తాగునీరు, రహదారులు, విద్యుత్, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం రాజీపడబోదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మ్యాక శ్రీవాణి--సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, మార్కెట్ డైరెక్టర్ చెట్ల కిషన్, మాజీ సర్పంచ్ రవి నాయక్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల విష్ణు, ఉపసర్పంచ్ రజిత--కుమార్, మండల నాయకులు పూసల తిరుపతి, కట్ల సత్తయ్య, మ్యాక తిరుపతి రెడ్డి, వార్డు సభ్యుడు లచ్చా నాయక్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల పట్టణంలోని 37 వార్డులో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, బి.ఎల్.వో లు పాల్గొన్నారు.

## సుడా చైర్మన్‌గా బీసీలకు అవకాశం ఇవ్వాలి : దొగ్గలి శ్రీధర్

**ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్**

శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా ఈసారి బీసీలకే అవకాశం ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతి అని బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉంటామని అని చెప్పిన ప్రభుత్వం కరీంనగర్ కు ప్రతిష్టాత్మ అయిన సుడా చైర్మన్ గా బీసీలకు అవకాశం ఇవ్వాలని బీసీ సంఘాల పక్షాన కోరుతున్నాం..

కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జిగా బీసీలకు అవకాశం ఇవ్వాలని బీసీ సంఘాల పక్షాన డిమాండ్ చేసిన అధిష్టానం అగ్రవర్ణాల వారికే కేటాయించింది 52 శాతం ఉన్న బీసీలకు కరీంనగర్ లోని అన్ని రాజకీయ పార్టీలు గత ఎన్నికలలో టికెట్లు కేటాయించగా ఇక్కడి నుండి బీసీఏ ఎమ్మెల్యేగా విజయం సాధించారు నాలుగు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా బీసీ గెలుపొందారు బీసీలలో రాజకీయ చైతన్యం కరీంనగర్ నియోజకవర్గంలో బాగా ఉంది కావున సుడా చైర్మన్ గా బీసీ నేమ్ నియమించాలని బీసీ సంఘాల పక్షాన కోరుతున్నాం..



## జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి తెలుగు సంస్కృతి సాహిత్య సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ, తెలంగాణ సంస్కృతి సాహిత బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మాచవరం గౌరీశంకర్, బట్టు శ్రీనివాస్ రావు లు బుధవారం ప్రకటనలో తెలిపారు. సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషిచేసిన వారికి జాతీయ నవ స్ఫూర్తి, నవ కీర్తి, మహానంది, స్వర్ణనంది, స్వర్ణ కంకణం, ఐరావతం, కామదేనువు, మయూరి, లైఫ్ టైం అచీవ్మెంట్, లెజెండరీ పురస్కా రాలతో సత్కరించి, వారి సేవలను అభినందిస్తూ, వారిని ప్రోత్సహించడం జరుగుతుందని అర్చకులు, జర్నలిస్టులు సామాజిక సేవకులు, ఆధ్యాత్మికం, రంజువావిద్యం, సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గు కథ, రంగస్థల కళాకారులు, జ్యోతిష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, వాస్తు, యోగ, డోలక్ హార్మోనియం, భజన కళా సామాజిక సేవ, క్రీడలు, షార్ట్ ఫిలిం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖులకు గౌరవ డాక్టరేట్లు అందజేయడం జరుగుతుందని ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 18, 2026 లోపు తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. హైదరాబాద్ లోని నాంపల్లిలో గల సిటీ పార్క్ హోటల్లో ఆగస్టు 23, 2026న నిర్వహించు కార్యక్రమంలో వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9985275385, సెల్ నెంబర్లను సంప్రదించాలని వారు సూచించారు.

## దివ్యాంగురాలు అయినా మహిళకు నూతన దుస్తులు ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్న తుమ్మ రాజ్ కుమార్..



**ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్**

సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో సుల్తానాబాద్ మండలం చిన్న కాల్వల కు చెందిన దివ్యాంగురాలైన యువతి సరోజన కు గత కొద్ది రోజులుగా తోడుక్కోవడానికి మంచి వస్త్రాలు లేకపోవడంతో అది గమనించిన యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ బుధవారం తన సొంత డబ్బులతో దివ్యాంగురాలైన యువతికి రెండు పంజాబీ డ్రెస్సులు కొని సెంటర్ కు తెచ్చి ఇవ్వడం జరిగినది, మండలంలోని చిన్న కల్వల కు చెందిన కడు నిరుపేద కుటుంబం తినడానికి తిండి లేక ఉండే ఇల్లు కవర్ లో మాత్రమే ఉండే వీరి కుటుంబం రోడ్డుమీద వెళుతున్న రహదారుల దగ్గర బిక్షాటన చేసుకొని జీవిస్తూ ఉంటున్నారు, వారిని గమనించిన మానసిక వికలాంగులకు కేంద్రం సిబ్బంది రోజు చిన్న కాల్వలకు వెళ్లి వారిని తీసుకువచ్చి భోజనం పెట్టి వారి ఆరోగ్య పరిస్థితిని చూస్తున్నారు, ఈ క్రమంలో ఆయువతికి వేసుకోవడానికి మంచి దుస్తులు లేకపోవడంతో మానవతాధృపతతో రెండు పంజాబీ డ్రెస్ కొనివ్వడం జరిగినది, ఈ సందర్భంగా యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో ఉన్న మానసిక వికలాంగుల పునరాస కేంద్రంలో 20 మంది దివ్యాంగులైన చిన్నారులు ఉంటారు, వీరు కడు నిరుపేద కుటుంబం నుండి వచ్చిన వీరికి మీరు అన్నదాన రూపకంగా అయినా గాని వస్తు రూపకంగా అయిన గాని ఇచ్చి ఆ చిన్నారులకు అండగా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దేశెట్టి రమేష్, సెంటర్ ఇన్చార్జి శ్రీనివాస్, సిబ్బంది సరస్వతి,కళ్యాణి తదితరులు ఉన్నారు..

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు సమావేశానికి హాజరైన జె. ఎస్టీ యూ. హెచ్ ఉద్యమ నాయకులు..


**ప్రత్యక్ష సాక్షి హైదరాబాద్**

హైదరాబాద్ లోని తెలంగాణ అమరుల స్మారక భవనంలో రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఏర్పాటుచేసిన ఉద్యమ కారుల గుర్తింపు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు అయిన కె. కేశవరావు, ప్రొపెసర్ కోదండ రాం, అద్దంకి దయాకర్, రాములు నాయక్, శోభన్ రెడ్డి ల కమిటీ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీ లో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించ డానికి నియమ నిబంధనలు సలహాలు సూచనల కోసం సమావేశం ఏర్పాటు చేయగా జెఎస్టీయూహెచ్ నుండి డా. కరుణాకర్ రెడ్డి, ఎరవెల్లి జగన్, అశోక్ గౌడ్, అప్పల శ్రీకాంత్, శ్రీను నాయక్ లు పాల్గొని ఉద్యమకారులకు



సరైన న్యాయం చేయాలనీ, ఉద్యమం చేసి అనేక రకాలుగా ఇబ్బందాలు పడుతున్న ఉద్యమకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిగించి కాంగ్రెస్ పార్టీ మేని పెస్టో లో పెట్టిన హామీలు అన్ని నెరవేర్చాలని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు.

## నలుపును పోగొట్టాలంటే..



అందాన్ని కాపాడుకోవడానికి.. ముఖంపైనే ఎక్కువ శ్రద్ధ పెడుతుంటారు. ఇతర శరీర భాగాలపై నిర్లక్ష్యం చూపుతుంటారు. ముఖ్యంగా, చర్మం మందంగా ఉండే మోచేతులు, మోకాళ్లను మరీ అశ్రద్ధ చేస్తుంటారు. దాంతో ఆయా భాగాలు నల్లగా మారిపోయి.. అందవిహీనంగా కనిపిస్తుంటారు. కాస్త శ్రద్ధ పెడితే.. మోచేతులు, మోకాళ్ల దగ్గర చర్మం నల్లదనాన్ని పోగొట్టుకోవచ్చని బ్యుటీషియన్లు చెబుతున్నారు. నిమ్మకాయ సహజసిద్ధమైన బ్లీచింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి.. చర్మంలోని మృత కణాలను సమర్థంగా తొలగిస్తుంది. చర్మం రంగునూ మెరుగుపరుస్తుంది. నిమ్మకాయ ముక్కలతో మోచేతులు, మోకాళ్లపై రుద్దితే.. మంచి ఫలితం కనిపిస్తుంది. చర్మం రంగును మెరిపించడంలో పెరుగు ముందుంటుంది. ఇందులో లభించే లాక్టిక్ యాసిడ్.. చర్మాన్ని తేమగా ఉంచుతుంది. మోచేతులు, మోకాళ్లపై పెరుగును అప్లయి చేయాలి. 15-20 నిమిషాలపాటు అలాగే వదిలేసి.. గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. కొబ్బరి నూనెలో విటమిన్-ఇ పుష్కలంగా లభిస్తుంది. చర్మాన్ని తేమగా ఉంచడంలో, నలుపును వదిలించడంలో ఇది ముందుంటుంది. వారానికి రెండుమూడు సార్లయినా.. మోచేతులు, మోకాళ్లపై కొబ్బరి నూనెతో సున్నితంగా మర్దనా చేసుకోవాలి. రెగ్యులర్‌గా చేస్తే.. ఆయా భాగాల్లోని నలుపు తొలగిపోతుంది. బంగాళాదుంప ముక్కతో మోచేతులు, మోకాళ్లపై 5 నిమిషాల పాటు బాగా రుద్దుకోవాలి. ఆ తర్వాత నీటితో కడిగితే.. మంచి ఫలితం కనిపిస్తుంది.

### గొంతు నొప్పి, దగ్గు, గొంతులో గరగర సమస్యలకు..

## సహజసిద్ధమైన ఇంటి చిట్కాలు..!



గొంతు నొప్పి అనేది మనకు పలు కారణాల వల్ల వస్తుంది. సీజన్లు మారినప్పుడు లేదా వైరస్ ఇన్ఫెక్షన్ల కారణంగా, కఫం అధికంగా పేరుకుపోవడం, పడని ఆహారాలను తినడం వంటి కారణాల వల్ల గొంతు నొప్పి వస్తుంది. దీంతోపాటు గొంతులో గరగరగా, మంటగా కూడా ఉంటుంది. కొందరికి దగ్గు కూడా వస్తుంది. అయితే ఇలాంటి గొంతు సమస్యలు ఉంటే చాలా మంది టానిక్‌లను తెచ్చుకుని తాగుతారు లేదా మెడిసిన్‌ను వేసుకుంటారు. కానీ మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే సహజసిద్ధంగా గొంతు సమస్యలను తగ్గించుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు ఉప్పు నీరు బాగా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త ఉప్పు వేసి కలిపి ఆ నీళ్లను గొంతులో పోసుకుని పుక్కిట పట్టాలి. ఇలా చేస్తుంటే సత్వరమే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**తేనె..:** గొంతు నొప్పిని తగ్గించడంలో తేనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. ఇందులో సహజసిద్ధమైన డిమల్సెంట్ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. గొంతు నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. తేనెను 1 లేదా 2 టీస్పూన్ల మోతాదులో రోజుకు 3 సార్లు సేవిస్తుండాలి. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ తేనెను కలిపి రోజుకు 3 సార్లు తాగాలి. అల్లం టీలోనూ తేనె కలిపి తాగితే ఉపయోగం ఉంటుంది. గొంతు సమస్యల నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. అయితే ఏడాది కన్నా తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు తేనెను ఇవ్వకూడదు.

**హెర్బల్ టీలు..:** గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు హెర్బల్ టీలు బాగా పనిచేస్తాయి. ఇవి గొంతులో ఉండే కఫాన్ని తొలగిస్తాయి. ఈ టీలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలుఉంటాయి. ఈ టీలను సేవించడం వల్ల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఒక పాత్రలో నీటిని తీసుకుని అందులో కొన్ని అల్లం ముక్కలను వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగాలి. ఈ కషాయాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. దీంతో గొంతు సమస్యలు తగ్గుముఖం పడతాయి. గొంతు సమస్యలకు అతి మధురం కూడా చక్కగాపనిచేస్తుంది. చిన్న అతి మధురం వేరు ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతున్నా కూడాగొంతులో నొప్పి, మంట తగ్గిపోతాయి. ముక్కు దిబ్బడ నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

**పుదీనా ఆకులు..:** పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీటిని వడకట్టి తాగాలి. పుదీనా ఆకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు గొంతు నొప్పి, మంట, దగ్గు వంటి సమస్యలను తగ్గిస్తాయి. పాలలో పసుపు కలిపి తాగుతున్నా కూడా ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ మిశ్రమాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. మెంతులను నీటిలో వేసి మరిగించి అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె కలిపి తాగుతుండాలి. రోజుకు దీన్ని 3 సార్ల వరకు తాగవచ్చు. గొంతు సమస్యలను తగ్గించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలిపి రోజుకు 2 సార్లు తాగుతుంటే ఫలితం ఉంటుంది. ఇలా ఈ సహజసిద్ధమైన చిట్కాలను ఉపయోగించి గొంతు నొప్పి, ఇతర గొంతు సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

## దానిమ్మ పండ్లను తిన్న తరువాత తొక్కను పడేయకండి..

### వాటితో కలిగే లాభాలు తెలిస్తే షాకవుతారు..!



దానిమ్మ పండ్లు చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా ఎరుపు రంగులో దర్శనమిస్తుంటాయి. ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. దానిమ్మ పండ్లను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. కొందరు జ్యూస్ తాగేందుకు ఇష్టం చూపిస్తారు. దానిమ్మ పండ్లను తినడం వల్ల మనకు అద్భుతమైన లాభాలు కలుగుతాయి. పలు వ్యాధులను నయం చేసే శక్తి దానిమ్మ పండ్లకు ఉంటుంది. అయితే దానిమ్మ పండ్లు మాత్రమే కాదు, దాని తొక్క కూడా మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. దీన్ని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా తొక్కను ఎండబెట్టి పొడి చేసి దాన్ని కూడా ఉపయోగించుకోవచ్చు. ఇలా దానిమ్మ తొక్కను వాడితే ఎన్నో లాభాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దానిమ్మ తొక్కలతో పలు చిట్కాలను పాటించడం వల్ల వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు.

**వాపులు, నొప్పులకు..:** దానిమ్మ తొక్కలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. దానిమ్మ గింజల కన్నా అధిక మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్లు దాని తొక్కలోనే ఉంటాయి. ముఖ్యంగా ఈ తొక్కలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించడంలో సహాయం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా శరీరంలో అంతర్గత వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. నాడీ సంబంధ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ పండు తొక్కలోబయోయాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. శరీరంలో ఉండే వాపులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. శరీరంలోని నొప్పులు తగ్గిపోతాయి. కండరాల నొప్పులనుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..:** దానిమ్మ పండు తొక్కలో యాస్ట్రింజెంట్ గుణాలు ఉంటాయి. ఈ తొక్కలో టానిన్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి పేగులు, జీర్ణాశయం గోడల మ్యూకస్ పొరను రక్షిస్తాయి. దీంతో విరేచనాల నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్ట, పేగుల్లో ఉండే సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణశక్తిని మెరుగు పరుస్తుంది. దానిమ్మ పండు తొక్కలో ఉండే పాలిఫినాల్స్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**షుగర్ సమస్యకు..:** షుగర్ వ్యాధి ఉన్నవారు దానిమ్మ పండు తొక్కలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు ఒక కప్పు మోతాదులో తాగుతుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలోకి వస్తాయి. ఈ తొక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ ను తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ నీళ్లను సేవిస్తుంటే శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ తగ్గుతుంది. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. దానిమ్మ పండు తొక్కలో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల దీన్ని తీసుకుంటే ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. ఇన్‌ఫెక్షన్లు, జ్వరం, దగ్గు, జలుబు వంటి బారిన పడిన వారు దానిమ్మ పండు తొక్క నీళ్లను తాగుతుంటే త్వరగా కోలుకుంటారు. ఇలా దానిమ్మ పండు తొక్క వల్ల ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

## వాదన కావొద్దు వివాదం



ఆలుమగల మధ్య అలకలు అందమే! వాదోపవాదాలూ.. గిల్లికజ్జాలూ సర్వ సాధారణమే! ఇలా.. గొడవలకు దారితీయని అభిప్రాయబేధాలు మంచివేనట. అవి.. భార్యభర్తల నడుమ బంధాన్ని మరింత బలపరుస్తాయట. అయితే.. ఆ మనస్ఫర్థలను టీ కప్పులో తుఫానులా తేలిపోనివ్వాలి. నివురు గప్పిన నిప్పులా దాచేస్తే.. అసలుకే మోసం వస్తుంది. ఎంత అన్యోన్యంగా జీవిస్తున్నా.. దంపతులన్నాక ఏదో ఒక విషయంలో మాట పట్టింపులు వస్తుంటాయి. వాదోపవాదాలు, చిన్నచిన్న గొడవలు పడుతుంటారు. అయితే, కొందరు ఇలాంటి గొడవలను మొగ్గలోనే తుంచేసి అనుబంధాలను బలపర్చుకుంటారు. కొందరు మాత్రం.. పెద్దవిగా చేసి బంధాన్ని తెంచేసుకుంటారు. 'ది హెల్దీ మ్యారేజ్' డేటా ప్రకారం.. సగటున ప్రతి జంటా నెలకు రెండుమూడు సార్లు గొడవలు పడుతుంటాయట. వీటిలో చాలావరకు.. ముదరకుండా చూసుకుంటూ, అన్యోన్యంగా ఉంటున్నారు. అందుకే, భార్యభర్తల నడుమ తలెత్తే వివాదాలు పరిమితిలోనే ఉండాలని మానసిక నిపుణులు చెబుతున్నారు. అప్పుడే.. అపార్థాలన్నీ తొలగిపోతాయని అంటున్నారు.

వాదనకూ, గొడవకూ మధ్య తేడాలను గుర్తించాలి. వాదనలో.. ఏదో ఒక నిర్దిష్ట సమస్యపైనే దృష్టిని కేంద్రీకరిస్తారు. దానిపైనే వాడీవేడీగా చర్చించుకుంటారు. ఒకరు చెప్పేది మరొకరు వింటారు. రాజీపడటం, క్షమాపణలు, వాదనలకు పరిష్కార ప్రయత్నాలూ కనిపిస్తాయి. అదే.. గొడవ పడేవారిలో ఒకరిపై ఒకరికి ప్రతికూల భావనలు ఏర్పడతాయి. అది ఇద్దరి మధ్యా దూరం పెంచుతుంది. మనసు విరిగిపోయేలా చేస్తుంది. చిన్నచిన్న అభిప్రాయభేదాల వల్ల భాగస్వామి ఇష్టాయిష్టాలు తెలుస్తాయి. అందుకు తగ్గట్టుగా నడుచుకునేందుకు అవకాశం దొరుకుతుంది. అంతేకాకుండా.. వాదనలతోనే ముగిస్తే, రాబోయే రోజుల్లో పెద్ద గొడవలు జరగకుండా ఉంటాయి. ఆరోగ్యకరమైన వాదనలు బంధాన్ని, సాన్నిహిత్యాన్ని మరింతగా పెంచుతాయి.

చిన్న మాటే.. పెద్దపెద్ద గొడవలకు నాంది పలుకుతుంది. కాబట్టి, భాగస్వామితో వాదించేటప్పుడు భాషను అదుపులో పెట్టుకోవాలి. లేకుంటే.. వాదన వివాదానికి దారితీస్తుంది. పరిస్థితి సంక్లిష్టంగా మారుతుందని గుర్తించుకోండి.

కొందరు పాత విషయాలను మనసులోనే పెట్టుకుంటారు. సందర్భం దొరికితే చాలు పాత సంగతులు తోడుతారు. వాటినే తమ అస్త్రాలుగా మలుచుకొని.. భాగస్వామిపై ఎదురుదాడికి దిగుతారు. దాంతో గొడవలు తీవ్రరూపం దాలుస్తాయి. కాబట్టి, మీ తాజా వాదన దేనిగురించో.. దానిపైనే నిలబడండి. పాత విషయాలను ఎట్టి పరిస్థితిలోనూ చిన్నచిన్న వివాదాల్లోకి లాగకండి.

## బ్రేక్‌ఫాస్ట్‌ను బ్రేక్ చేస్తున్నారా?



ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మిస్ చేస్తున్నారా? అయితే, మీ మానసిక ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉన్నదట. 'అల్పాహారం-మానసిక ఆరోగ్యం'పై చేసిన ఓ సర్వే.. ఈ విషయాలను వెల్లడిస్తున్నది. 'హాంకాంగ్ యూత్ ఎపిడెమియోలాజికల్ స్టడీ ఆఫ్ మెంటల్ హెల్త్' పరిశోధకులు ఓ అధ్యయనం నిర్వహించారు. ఇందుకోసం 15 నుంచి 24 ఏళ్ల వయసుగల 3,154 మందిని ఎంపిక చేశారు. వీరి రోజూవారి ఆహార అలవాట్లను పరిశీలించారు. ప్రతిరోజూ ఉదయం ఏదో ఒకటి తిన్నవారితో పోలిస్తే.. అల్పాహారం దాటవేసినవారు ఎక్కువ ఉద్రేకంతో, ఆందోళనతో, నిరాశతో కనిపించినట్లు పరిశోధకులు గుర్తించారు. అధ్యయనంలో పాల్గొన్న వారిలో 85% మంది ప్రతిరోజూ లేదా అడపాదడపా ఏదో ఒక అల్పాహారం తీసుకున్నారు. మిగిలిన 15% మంది బ్రేక్‌ఫాస్ట్‌ను పూర్తిగా దాటవేశారు. ఈ సందర్భంగా అల్పాహారం తీసుకోని వారిలో శ్రద్ధ తగ్గిపోవడం, స్వీయ నియంత్రణను కోల్పోవడం లాంటి సమస్యలను గుర్తించినట్లు అధ్యయనకారులు చెబుతున్నారు.

ఇక అల్పాహారం దాటవేసేవారు తక్కువ ఉత్పాదకత కలిగి ఉన్నారని, పేలవమైన పనితీరును కనబర్చినట్లు గుర్తించారు. ఉద్యోగాలలోనూ తక్కువ సామర్థ్యం కలిగి ఉన్నారని నివేదించారు. బ్రేక్‌ఫాస్ట్‌ను దాటవేయడం వల్ల మధ్యాహ్నం వరకే నిస్సత్తువ ఆవహిస్తుందనీ, దాంతో దేనిమీదా శ్రద్ధ పుట్టదని చెబుతున్నారు.

అందుకే, ఏ రకమైన ఆహారం, ఎంత పరిమాణంలో తింటారనే విషయాలతో సంబంధం లేకుండా.. ఉదయంపూట ఏదో ఒకటి తినడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక అల్పాహారం వల్ల మానసిక ఆరోగ్య ప్రయోజనాలతోపాటు శారీరక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బ్రేక్‌ఫాస్ట్ చేసిన తర్వాత.. మధ్యాహ్నంపూట తక్కువ కేలరీలు తీసుకుంటారు. దాంతో బరువు అదుపులో ఉంటుంది. రక్తంలోనూ చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.

### రోజూ గుప్పెడు నలుపు రంగు కిస్మిస్‌లను ఎందుకంటే..?

## నీటిలో నానబెట్టి తినాలి..



కిస్మిస్‌లు.. వీటినే ఎండు ద్రాక్ష అని కూడా అంటారు. ద్రాక్షలను ఎండబెట్టి వీటిని తయారు చేస్తారు. కిస్మిస్‌లను ఎక్కువగా తీపి వంటకాల్లో వేస్తుంటారు. అయితే కిస్మిస్‌లలో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో నలుపు రంగు కిస్మిస్‌లు కూడా ఒకటి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో పోషకాలు అధికంగా ఉంటాయి. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు పొందవచ్చు. ఈ కిస్మిస్‌లను 100 గ్రాముల మోతాదులో తింటే సుమారుగా 300 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 80 గ్రాములు, ఫైబర్ 7 గ్రాములు, ప్రోటీన్లు 3 గ్రాములు లభిస్తాయి. కొవ్వులు అసలే ఉండవు. విటమిన్లు బి1, బి2, బి3, బి6, బి9లతోపాటు విటమిన్ సి అధికంగా లభిస్తుంది. అలాగే ఈ కిస్మిస్‌లలో ఐరన్, పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, మాంగనీస్, కాపర్, బోరాన్ వంటి పోషకా లు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే పోషకాలు లభిస్తాయి. పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు.

రక్తహీనత సమస్యకు..: నలుపు రంగు కిస్మిస్‌లలో ఐరన్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. హిమోగ్లోబిన్ తయారవుతుంది. ఈ కిస్మిస్‌లలో ఉండే విటమిన్ సి వల్ల శరీరం ఐరన్‌ను మరింత మెరుగ్గా శోషించుకుంటుంది. అలాగే కాపర్ కూడా లభిస్తుంది. దీంతో ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. రక్తం తయారవుతుంది. రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. నీరసం, అలసట తగ్గుతాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా సార్బిటాల్ అనే సమ్మేళనం ఉంటుంది.

ఇది లాక్సేటివ్‌గా పనిచేస్తుం ది. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది.

ఎముకల ఆరోగ్యానికి..: నలుపు రంగు కిస్మిస్‌లలో క్యాల్షియం, బోరాన్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచుతాయి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే క్యాల్షియంను శరీరం మరింత మెరుగ్గా శోషించుకుంటుంది. దీంతో ఎముకలు బలంగా తయారవుతాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియో పోరోసిస్ సమస్య రాకుండా అడ్డుకోవచ్చు. మెనోపాజ్ దాటిన మహిళల్లో ఎముకలు బలహీనంగా మారకుండా ఉంటాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే ఈ కిస్మిస్‌లలో ఉండే రెస్వెరెట్రాల్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

రోగ నిరోధక వ్యవస్థకు..: నలుపు రంగు కిస్మిస్‌లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక వీటిని తింటే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. ఈ కిస్మిస్‌లలో ఉండే పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్ ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గిస్తాయి. దీంతో తీవ్రమైన, ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. ఈ కిస్మిస్‌లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి శరీర రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు తగ్గుతాయి. ఇలా నలుపు రంగు కిస్మిస్‌లను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కనుక వీటిని రోజూ నీటిలో నానబెట్టి తింటే మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

# ఎమ్మెల్యే కడియం శ్రీహరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కార్యాలయ సిబ్బంది..



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుట్టినరోజును పురస్కరించుకొని హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో వ్యక్తిగత, కార్యాలయ సిబ్బంది ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి పుష్ప గుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభా కాంక్షలు తెలిపారు. శుభాకాం క్షలు తెలిపిన వారిలో కడియం శ్రీహరి పర్సనల్ సెక్రెటరీ చెంగాల రవీందర్, మరియు పిఏలు ముక్క రాకేష్, బూర ప్రవీణ్, సునీల్, కార్తీక్ రాథోడ్, మరియు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలను పరిశీలించిన కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి..



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ఈ నెల 9వ తేదీన జిల్లా పర్య టన సందర్భంగా హనుమ కొండలోని పెద్దమ్మగడ్డలో ఉన్న తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల కాలేజి ఆఫ్ ఎక్సిలెన్స్ సందర్శించను న్న నేపథ్యంలో కాలేజి ఆఫ్ ఎక్సిలెన్స్ చేపదుతున్న ఏర్పా ట్లను జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి, జాయింట్ కలెక్టర్ కె. రవితో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలోని మౌలిక వసతులు, కిచెన్ షెడ్, ప్లే గ్రౌండ్, తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులను సందర్శించి డిజిటల్ విద్యా విధానంలో ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారితో ఆత్మీయంగా మాట్లా డారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల పఠన సామర్థ్యం, అభ్యాస నైపుణ్యాలను స్వయంగా పరిశీలించి, పలు ప్రశ్నలు అడిగి వారి అవగాహ నను తెలుసుకున్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదువులో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా కళాశాలలోని కిచెన్ మరియు స్టోర్‌రూమ్ను పరిశీలించి, విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్య మైన, తాజా కూరగాయలు, ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించాలని అధికారు లకు సూచించారు. వంటశాల, నిల్వ గదుల్లో పరిశుభ్రత (హైజీన్) ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు పోషకాహారం, సురక్షితమైన ఆహారం అందేలా నిరంతరం పర్యవేక్షణ చేపట్టా లని సూచించారు. గవర్నర్ పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సత్వరమే పూర్తి చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ నందనూరి పద్మినితో పాటు సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగసాగర్, ఆర్డీవో వెంకటేష్, ట్రైనీ కలెక్టర్ రోహిత్, జీడబ్ల్యూఎంసీ అధికారులు సీఎంహెచ్ ఓ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ రాజేష్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్, కళాశాల ఉపాధ్యా యులు, సంబంధిత అధికా రులు పాల్గొన్నారు.

# డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి : కదారి తిరుపతి



**బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోస్వర్గీయ డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి 77వ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కదారి తిరుపతి గారి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రజాసేవ, రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కదారి తిరుపతి మాట్లాడుతూ డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, ఫీజ్ రియంబర్స్మెంట్, రైతులకు ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు, జలయజ్ఞం వంటివి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమాజంలో పిల్లలపై సెల్ హాల్ చల్ ప్రభావం

## సెల్ ఫోన్‌తో మంచి ఎంతో చెడు అంతే.. పిల్లలను వేధిస్తున్న సమస్య 'ఫోన్ అడిక్షన్'

## క్రిసోలైట్ రెయిన్‌బో స్కూల్‌లో అవగాహన సదస్సు

## మోటివేషనల్ స్పీకర్, మిమిక్రీ ఆర్టిస్ట్ తిరునగర్ సుధాకర్

**(ప్రత్యక్ష సాక్షి, కోరుట్ల)**

సమాజంలో పిల్లలపై సెల్ హాల్ చల్ ప్రభావం చూపిస్తుందని, సెల్ ఫోన్ తో మంచి ఎంతో చెడు అంతే ఉంటుందని, పిల్లలను వేధిస్తున్న సమస్య 'ఫోన్ అడిక్షన్' ఒక్కటి అని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, మిమిక్రీ ఆర్టిస్ట్ తిరునగర్ సుధాకర్ అన్నారు. కోరుట్ల మండలం మోహన్ రావు పేట క్రిసోలైట్ రెయిన్‌బో స్కూల్‌లో విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, మిమిక్రీ ఆర్టిస్ట్ తిరునగర్ సుధాకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్యం భవితవ్యంపై ప్రభావాన్ని చూపిస్తుందని అన్నారు.

ప్రస్తుత సమాజంలో పిల్లలను వేధిస్తున్న ప్రధాన సమస్యలైన 'ఫోన్ అడిక్షన్' (మొబైల్ అలవాటు), 'జంక్ ఫుడ్' వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. కేవలం మాటలతో కాక అద్భుతమైన మిమిక్రీ ప్రతిభతో, వినోదాత్మకమైన పప్పెట్ షో (బొమ్మలాట) ద్వారా పిల్లలకు అర్థమయ్యేలా సందేశాన్ని అందించారు. విద్యార్థులు ఫోన్‌కు దూరంగా ఉంటూ, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చో ప్రముఖ మోటివేషనల్



స్పీకర్, మిమిక్రీ ఆర్టిస్ట్ తిరునగర్ సుధాకర్ వివరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ హెరాల్డ్ సార్, ప్రిన్సిపాల్ సుహాసిని, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లల్లో మంచి మార్పును తీసుకువచ్చే ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు పాఠశాల యాజమాన్యాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అభినందించారు.

# ఒక ఎమ్మెల్యేగా, ప్రజాప్రతినిధిగా.. ఏ అధికారినైనా కలిసే హక్కు నాకు ఉంది..

## నా నియోజకవర్గ సమస్యలు తెలపడం ఎమ్మెల్యేగా నా హక్కు..

## మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ గణపురం ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

నాకు రూల్స్ తెలుసు.. నేను ఎక్కడా రూల్స్ అతిక్రమించ లేదు..బిజినెస్ రూల్స్, రాజ్యాంగ ప్రకారం..క్యాబినెట్ ర్యాంక్ లో ఉ న్నవారు మాత్రమే సమీక్ష చేస్తారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమీక్షలో పాల్గొం టారు..నా నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధిపై వారి కార్యాల యానికి వెళ్లి దేవాదాయ శాఖ కమిషనర్ ని కలిసాను.. ఆలయాల అభివృద్ధికి ఆలయ కమిటీ చైర్మన్లతో కలిసి పలు వినతి పత్రాలు అందజే శాను..నేను తప్పు చేయన ప్పుడు ఎవరికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదు. అవగాహనా లోపంతో మాట్లాడుతున్నారు.. నా అధికారాలు, పరిమితులు ఏంటో నాకు తెలుసు..నాపై ఇలాంటి వార్తలు రావడం చాలా బాధగా ఉంది..అభివృద్ధి గురించి ఆలోచించని వారు, ప్రజల మధ్యలో ఉండని వారు కాంట్రావర్సీలు సృష్టించి వార్త ల్లో ఉండాలని చూస్తారు.

అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా అనవసర విషయాలపై దృష్టి పెడుతున్నారు..ఉమ్మడి జిల్లాను పట్టించుకునే వారే లేకుండా అయ్యారు. వర్షాబావ పరిస్థితుల నేపథ్యంలో దేవాదుల పై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ఎవరిదీ ..?ఎంజీఎం ఆసుపత్రికి సూపరిండెంట్



లేదు దానిని ఎవరూ పట్టించుకో వాలి.? సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవం చేయాలి దాన్ని పట్టించుకునే వారే లేరు..అండర్ గ్రౌండ్ డ్రైనేజి టెండర్లు పూర్తి చేయించి పనులు ప్రాంభించ డానికి చొరవ తీసుకోవాల్సింది ఎవరు..? అధికారాన్ని ప్రజల కోసం ఉ పయోగించాలి.... కాంట్రావర్సీల కోసం కాదు..

# బాలకృష్ణనగర్‌లో నూతన కల్వర్టును పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్..

**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి 13వ వార్డు బాలకృష్ణ నగర్ కాలనీలో బుధవారం లక్ష రూపాయలతో నూతన కల్వర్టును మరియు 17వ వార్డులో లక్ష రూపాయలతో డ్రైనేజ్ పనులను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రిహొహొకొబ్బరికాయ కొట్టి పనులుప్రారంభించారు అనంతరం చైర్మన్ మాట్లాడుతూ 13వ వార్డు కల్వర్టు 17 వార్డు లలో డ్రైనేజ్ కలిపి 2 లక్షలతో ఈరోజు పనులు ఈరోజు ప్రారంభించడం జరిగిందని అలాగే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు నుండి త్వరలో మున్సిపల్ 26 వార్డులలో పనులు ప్రారంభమైతాయని పట్టణాన్ని సుందరికరణ చేయడం కోసం కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుడికందుల అజయ్



పందిరి రమేష్ ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్ డి ఈ నాగేశ్వరరావు ఏ ఈ లక్ష్మి తోట ప్రవీణ్ ప్రసాద్ రమేష్ జెట్టి లక్ష్మణ్ కొమ్ముల సంతోష్ రెడ్డి వెంకటేష్ నాగరాజ్ కాంట్రాక్టర్ మహేందర్ నాగేష్ బెజ్జారపు సురేష్ దొల్లని నాగేశ్వర్ పాల్గొన్నారు.

# చెక్ బౌన్స్ కేసుల్లో సత్వర న్యాయం కోసం స్పెషల్ లోక్ అదాలత్ : సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్




**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి చెక్ బౌన్స్ కేసుల్లో సత్వర న్యాయం కోసం ఈ నెల 18 న స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు బుధవారం మెట్‌పల్లి ఇంచార్జి సీనియర్ సివిల్ జడ్జి డి నాగేశ్వర్ రావు అన్నారు మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో బుధవారం స్పెషల్ లోక్ అదాలత్ విజయవంతం కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కోసం నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతం కోసం ఇరుపక్షాల న్యాయవాదులు మరియు పోలీస్ అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.. ముఖ్యంగా వారంట్ ఉన్న కేసుల్లో పోలీసులు చొరవ చూపాలని సీఐ మరియు ఎస్సైలకు సూచించారు. పరస్పరం రాజీ చేసుకోవడం ద్వారా మాత్రమే ఇరు పక్షాలకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు ఈ సమావేశంలో ఇంచార్జి జూనియర్ సివిల్ జడ్జి కాసుల్ల పావనిహొహొసెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దయ్యా రాజారాం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్ లోక్ అదాలత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్ జేడి సుధాకర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్ న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లుహొహొమగ్గిడి వెంకట నర్సయ్య గంగ్ర ప్రవీణ్ రావు ఏలేటి నరేందర్ రెడ్డి, గడ్డం శంకర్ రెడ్డి ఎలాల మధుసూదన్ రెడ్డి, వేముల సునీల బక్కూరి రమేష్, తెడ్డు ఆనంద్ సీఐ సురేష్ ఎస్సైలు కిరణ్ కుమార్ అశోక్ నవీన్ లు పాల్గొన్నారు.

# రాజశేఖర్ రెడ్డి 77వ జన్మదిన వేడుకలు..

**ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట**

దివంగత నేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 77వ జన్మదిన వేడుకలు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోనీ పోచమ్మ మైదానం సెంటర్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అయూబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మరియు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎరబెల్లి స్వర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్వరాజు సారయ్య మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల సంక్షేమం కోసం నిరంతరం తాపత్రయపడ్డారని, రైతులకు ఉచిత కరెంటు, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ లాంటి పథకాలు ఎన్నో తీసుకొచ్చి పేదల అభ్యున్నతికి పాటుపడినరని, పేర్కొన్నారు. రాజకీయంగా మేము తెలంగాణ వాదుల మైనప్పటికీ, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు వరంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో రంగశాయిపేట లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు, వరంగల్ శాశ్వత మంచినీటి పథకానికి, రాజీవ్ గృహకల్ప కింద ఇండ్లను తదితర పథకాలను మంజూరు చేసి శంకుస్థాపన చేసిన మహనీయులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసులమని చెప్పుకునే పెద్దలు, గతంలో దేశాయిపేట మరియు దూపకుంట లో పేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ పట్టాల లబ్ధిదారులకు గతంలో ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్ రూములు మంజూరు చేయించి ఇచ్చినప్పుడే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి నిజమైన నివాళులు అర్పించిన వారవుతారని ఆ విధంగా లబ్ధిదారులకు, లబ్ధి చేకూర్చే చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పిసిసి



సభ్యులు నల్లగొండ రమేష్, మాజీ కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బసవరాజు శిరిష శ్రీమన్, తత్తరి లక్ష్మణ్, జన్నుఅరుణ్, దామెర సర్వేశం, ధూపం సంపత్ , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కురివి పరమేశ్వర్, తూర్పు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి సలీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంట్ల రాజు, జన్ను రవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్ష్మి, గిరి గిరి పుష్ప ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండి బజార్ మర్చంట్ అధ్యక్షులు ఎండి మాషుక్, ఓబీసీ కోఆర్డినేటర్ కోదాటి అనిల్ ఎన్ ఎస్ యు ఐ నగర్ మాజీ అధ్యక్షుడు చాగంటి శ్రీనివాస్, బొలుగొడ్డు శ్రీనివాస్, సందెల దామోదర్, బత్తిని లింగయ్య, నరిగే శ్రీను కురుమ తోట బాలరాజు, మార్త ఆంజనేయులు, రామ యాదగిరి, బోలుగోడు అనిల్, గుత్తికొండ తిరుపతి,బత్తుల వినోద్, గజ్జల లింగమూర్తి, ఎండి కమాలుద్దీన్, పెండ్యాల కొమురయ్య, నటరాజు శ్రీధర్, ఇనుగాల బాబు, డివిజన్ అధ్యక్షుడు కొమ్ముల సందీప్, సన్నీ , గుండేటి సతీష్ వస్కుల ఉదయ్, బండ్ల సురేందర్ జిన్నారపు రాజు, ఆదాం, కుసుమ మురళి తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన టిఎన్జీవోస్ జిల్లా నాయకులు

**ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట**

వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఐఏఎస్ గారిని ఇటీవల నూతనంగా ఎన్నిక కాబడిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాజె వేణుగోపాల్, పాలకుర్తి సదానందం బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలిపి, ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడుతూనే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వారధిగా ఉండి పనిచేయాలని అలాగే జిల్లాను రాష్ట్రంలోనీ అన్ని ప్రభుత్వ పథకాలలో ముందు స్థానంలో నిలపడానికి కృషి చేయాలని కోరారు. టీఎన్జీఎస్ జిల్లా అధ్యక్షులు గాజె వేణుగోపాల్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్, కోశాధికారి అంచ కిరణ్ కుమార్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com